DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 03-05-2026

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పెద్దపెల్లి జిల్లా ముందంజ

- మే 6న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి.
- రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి




3




# వలపు వల
# చిక్కితే విల విల

2

- సోషల్ మీడియా కేంద్రంగా సాగుతున్న అనైతిక వ్యవహారం
- హాయ్ అంటూ అల్లుకుపోతారు
- ఉన్నది ఊడవకపోతే నయవంచనకు గురి చేస్తారు
- అందాలన్నీ ఆరబోస్తారు ఆ తరువాత గోల చేస్తారు
- ఈ దారుణాలకి పాల్పడేది సెలబ్రిటీలు రిచ్ అమ్మాయిలు కావడం విశేషం
- పోగొట్టుకుంటున్న వాళ్లు అధికంగా తెలుగు వాళ్ళే కావడం గమనార్హం

సోషల్ మీడియాను కేంద్రంగా చేసుకుని అనైతిక వ్యవహారాలు పెరుగుతున్నాయి. "హాయ్" అంటూ మొదలయ్యే పరిచయాలు క్రమంగా సన్నిహిత సంబంధాలుగా మారి, చివరకు బాధితులను ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీసే స్థితికి చేరుతున్నాయి. ఆకర్షణీయమైన ఫోటోలు, మృదువైన మాటలతో నమ్మకం పెంచుకుని, ఆ తర్వాత మోసాలకు తెరలేపుతున్న ఘటనలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి.

హైదరాబాద్,మే 03,(డిడి9 వార్త)

## పీవో రాహుల్ పనితీరుపై ప్రశంసలు




5

- 5,364 మీటర్ల ఎత్తులో ఫ్లెక్సీ ప్రదర్శన
- గిరిజన వికాసానికి పీవో చేస్తున్న కృషి అనన్యం - యువ పర్వతారోహకుడు

## మొక్కజొన్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం



4

- ఆందోళనలో రాష్ట్ర రైతాంగం ?
- ఎం సిపిఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గోవింద నాయక్?





# వలపు వల

# చిక్కితే విల విల

- సోషల్ మీడియా కేంద్రంగా సాగుతున్న అనైతిక వ్యవహారం
- హాయ్ అంటూ అల్లుకుపోతారు
- ఉన్నది ఊడవకపోతే నయవంచనకు గురి చేస్తారు
- అందాలన్నీ ఆరబోస్తారు ఆ తరువాత గోల చేస్తారు
- ఈ దారుణాలకి పాల్పడేది సెలబ్రిటీలు రిచ్ అమ్మాయిలు కావడం విశేషం
- పోగొట్టుకుంటున్న వాళ్లు అధికంగా తెలుగు వాళ్ళే కావడం గమనార్హం

**సోషల్ మీడియాను కేంద్రంగా చేసుకుని అనైతిక వ్యవహారాలు పెరుగుతున్నాయి. "హాయ్" అంటూ మొదలయ్యే పరిచయాలు క్రమంగా సన్నిహిత సంబంధాలుగా మారి, చివరకు బాధితులను ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీసే స్థితికి చేరుతున్నాయి. ఆకర్షణీయమైన ఫోటోలు, మృదువైన మాటలతో నమ్మకం పెంచుకుని, ఆ తర్వాత మోసాలకు తెరలేపుతున్న ఘటనలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి.**

హైదరాబాద్,మే 03,(డిడి9 వార్త)



మొదట సాదాసీదా చాట్ లతో దగ్గరవుతూ, ఆపై వ్యక్తిగత వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. నమ్మకం కలిగిన తర్వాత వివిధ కారణాలు చూపిస్తూ డబ్బులు అడగడం, లేకపోతే సేకరించిన సమాచారంతో బెదిరింపులకు దిగడం జరుగుతోంది. కొందరు బాధితులు ఈ వలలో చిక్కుకుని ఉన్నది ఊడవకపోతే నయవం చనకు గురవుతున్నట్లు వాపోతున్నారు. ఈ వ్యవహారాల్లో భాగంగా ఆకర్షణీయమైన ఫోటోలు, వీడియోలు పంచుతూ ఎదుటివారిని మరింతగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తారు. ఆ తర్వాత పరిస్థితులు మారగానే అదే విషయాలను ఆయుధంగా మార్చుకుని ఒత్తిడి తీసుకువస్తున్నారు. బయటకు చెప్పుకోలేక బాధితులు మౌనం పాటించే పరిస్థితి ఏర్పడుతోంది విశేషం ఏమిటంటే ఈ దారుణాలకు పాల్పడుతున్న వారు హై ప్రొఫైల్ ఇమేజ్ తో కనిపించే వ్యక్తులేనని బయటప డుతోంది. సెలబ్రిటీలా కనిపించే జీవనశైలి, ఖరీదైన ప్రదేశాల్లో తీసిన ఫోటోలు, లగ్జరీ లైఫ్ స్టైల్ చూపిస్తూ నమ్మకం పొందుతున్నారు. దీంతో అమాయకులు సులభంగా వలలో పడుతున్నారు. ఈ వలలో చిక్కుకుని పోగొట్టుకుంటున్న వారు ఎక్కువగా యువకులే అని తెలుస్తోంది. ఒక్కసారి ఈ మోసంలో పడితే బయటపడడం కష్టంగా మారుతోంది. ఆర్థిక నష్టం మాత్రమే కాదు, వ్యక్తిగత ప్రతిష్టపైనా ప్రభావం పడుతుం డటంతో బాధితులు తీవ్ర ఆవేదనకు గురవు తున్నారు. పోలీసుల దృష్టికి వచ్చిన కేసుల్లో ఈ తరహా మోసాల సంఖ్య పెరుగుతున్నట్లు సమాచారం. సోషల్ మీడియాలో పరిచ యమయ్యే వ్యక్తులను నమ్మే ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆకర్షణీ యమైన మాటల వెనుక దాగి ఉన్న ఉద్దేశ్యాలను గుర్తించ కపోతే పెద్ద నష్టాలు తప్పవని చెబుతున్నారు.








# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పెద్దపెల్లి జిల్లా ముందంజ

- **మే 6న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి.**
- **రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి.**
- **రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలి.**
- **ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మే 3:**

పెద్దపల్లి పట్టణంలోని బందంపల్లి స్వరూప గార్డెన్స్‌లో నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , డిసిపి రామ్ రెడ్డి మరియు ఉన్నత అధికారులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..అనంతరం ఓదెల మండలం పోతకపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో గొప్ప మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో పూర్తి స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచి 4 అవార్డులు సాధించిందని, ఓపీ సంఖ్య 280 నుండి 900కు మరియు మాసంలో ప్రసవాలు 40 నుండి 250కు పెరిగినట్లు పేర్కొన్నారు.కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఎం.ఆర్.ఐ స్కాన్, సీటీ స్కాన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సేవలు ఉచితంగా అందిస్తున్నామని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే చికిత్సను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని చెప్పారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రం, డయాలసిస్, కార్డియాలజీ, 2డి ఎకో వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, వడ్డీరహిత రుణాలు, వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి కోతలు లేకుండా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలని, వరి, మొక్కజొన్నలతో పాటు ఇతర పంటలను కూడా పండించాలని సూచించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం మక్కాజొన్న రైతులకు మద్దతు ధర ఇస్తోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళామణులకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్ల బోనస్ మరియు అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ప్రజలకు అందిస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఆర్డీవో, ప్రభుత్వ ఉన్నత అధికారులు మరియు కౌన్సిలర్లు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# విద్యను ప్రోత్సహించేందుకే పదవ తరగతి ఉత్తీర్ణులకు చిరు సన్మానం

- **సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య**

**మహాదేవపూర్ మే 2 ( డిడి 9వార్త )**

విద్యను, విద్యార్థులను ప్రోత్సహించేందుకే పది లో ఉత్తమ ఫలితాలు సాధించిన గ్రామానికి చెందిన విద్యార్థులకు చిరు సత్కారం నిర్వహించినట్టు సర్పంచ్ మోతే నీలారాణి సాంబయ్య అన్నారు. ఎడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం నాడు ఈ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రేరణతో, కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు . ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి ప్రతిభను కొనియాడారు. మంత్రి సేవా భావం, విద్యాభివృద్ధిపై ఉన్న కట్టుబాటు మాకు ఆదర్శమని, అదే స్ఫూర్తితో గ్రామంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ సన్మానం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య తెలిపారు. ఈ గ్రామంనుండి వివిధ పాఠశాలలో విద్యను అభ్యశించి మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత విద్యను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సన్మానం కార్యక్రమం గ్రామంలో విద్యకు ప్రాధాన్యతను తెలియజేస్తూ విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ గోగుల రాజమద్దులకృష్ణ, వార్డు సభ్యులు కన్నూరి పద్మ రవి, రాజమణి ఉపేందర్, సోన్నారి శ్యామ్ కుమార్, పాల్గొన్నారు.



# మణుగూరులో 4 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణాలు..

- **శనివారం నాడు భూమి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..**
- **ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్యే..**

**మణుగూరు. మే 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం లో శనివారం నాడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సుమారు నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న రిటైనింగ్ వాల్ లకు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మొదటగా మండలంలోని ఆదర్శ నగర్ లోని మోట్ల వాగుపై రెండు వైపులా సుమారు 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ కార్యక్రమం లో పాల్గొని పనులను ప్రారంభించారు.అనంతరం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కుంకుడు చెట్టు గుంపు కట్టువాగుపై ఇరువైపులా సుమారు 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ కార్యక్రమం లో పాల్గొని పనులను ప్రారంభించారు.వర్షాకాలంలో ఈ రెండు వాగుల ఉధృతి కారణంగా ఏర్పడే ప్రమాదాలను నివారించేందుకు మరియు తీర ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం, రక్షణ కల్పించేందుకు ఈ రిటైనింగ్ వాల్ ల నిర్మాణాలు కీలకంగా ఉంటాయని ఎమ్మెల్యే పాయం అన్నారు. మున్సిపాలిటీ మౌలిక వసతుల బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షుడు, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- **ప్రజలు మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నివారించాలి**
- **భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయాధికారి శివనాయక్**

**భద్రాచలం , మే 2 , డిడి9 వార్త**

ప్రజలు మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయాధికారి శివనాయక్ అన్నారు. భద్రాచలంలో శనివారం మండల్ లీగల్ సర్వీసెస్ సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అనుసంధానంతో నషాముక్త కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి శివనాయక్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక మరియు ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ దుర్గా భవాని, భద్రాచలం సీఐ నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం

- ఆందోళనలో రాష్ట్ర రైతాంగం ?
- ఎం సిపిఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గోవింద నాయక్?



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో మొక్కజొన్న రైతులు ఆందోళన అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేపట్టిన రైతులు ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడిన నాయకులు గతల నెల 8 తారీకు ములుగు జిల్లాలో మార్క్ఫెడ్ సంస్థ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం 25 రోజులు అయినప్పటికీ సక్రమంగాకొనుగోలు జరగకపోవడం బార్దాన్ సప్లై లారీల సప్లై జరగకపోవడంతో రైతులు నెల రోజుల నుంచి కొనుగోలు సెంటర్లో పడిగాపులు కాస్తూ వడగాళ్ల వర్షాలు ఎప్పుడు వచ్చి నష్టం జరుగుతుంది అని ఆందోళనతో గురవుతున్న రైతులు అని అన్నారు ప్రభుత్వం అధికారులు ప్రజా ప్రతినిధులు మంత్రులు వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని ఆందోళన వ్యక్తం చేసినారు పేరుకే ప్రజా ప్రభుత్వం ఈ రబ్బీ సీజన్లో పెద్ద మొత్తంలో రాష్ట్రంలో మొక్కజొన్న పండి ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి ప్రభుత్వం సమీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు గన్ని బ్యాగులు లారీలు సప్లై చేయకపోగా పెద్ద ఎత్తున దళారులు రైతులను దోసుకుంటున్నారని విసుకు చెందిన రైతులు కొనుగోలు సెంటర్లలోనే మధ్య దళారులకు 1800 రూపాయల క్వింటాకు అమ్ముకుంటున్నారు రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతుల బాధలు కనిపిస్తలేవని ప్రభుత్వాన్ని విమర్శించినారు ఇప్పటికైనా ప్రభుత్వం తగినన్ని గన్ని బ్యాగులు లారీల సప్లై చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసినారు ఈ ధర్నాను ములుగు పోలీస్ సిఐ ఎస్ఐ గారు వచ్చి రైతుల సమస్యలు పరిష్కరిస్తామని ధర్నాను విరమించాలని రైతులతో చర్చలు జరిపినారు. ములుగు జిల్లా కలెక్టర్ మహేందర్ జి తో ఫోన్ ద్వారా మాట్లాడిన సిఐ గారు రైతు ధర్నాను విరమింప చేసినారు అనంతరం రైతు ప్రతినిధులు అయిదుగురితో కలెక్టర్ ఆఫీసుకు తీసుకెళ్లి చర్చించినారు. మల్లంపల్లిలోనే కొనుగోలు సెంటర్ ఏర్పాటుచేసి సహకార సంఘం ద్వారా ప్రారంభిస్తామని హామీ ఇచ్చినారు కలెక్టర్ గారు మార్క్ ఫెడ్ డిఎం గారితో మాట్లాడి కలెక్టర్ గారు మల్లంపల్లి సబ్ సెంటర్ ను రద్దుచేసి రామచంద్రాపురం మక్కల కొనుగోలు కేంద్రం థతోసంబంధం లేకుండా మంత్రి గారు సీతక్క గారితో తోటి మాట్లాడి సపరేట్ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో రైతులు పార్టీలకతీతంగా పాల్గొని రెండు గంటలపాటు రాస్తారో కో చేసి హైవే రోడ్డు మీదమొక్కజొన్నలు పోసుకొని టైర్లు వేసి తమ నిరసన వ్యక్తం చేసినారు. పాల్గొన్న రైతులు సిటీ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోల్కొండ రవి మాజీ సర్పంచ్ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ గోల్కొండ రాజు మెరుగు రవి ఇమ్మడి ప్రవీణ్ సత్తు రామ్మూర్తి సత్యం సెట్ రెడ్డి మల్లారెడ్డి గూడెపు కర్ణాకర్ రెడ్డి పిల్లి ఐలయ్య లక్ష్మణరావు వారితోపాటు 200 మంది రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి కృతజ్ఞతలు తెలిపిన ఆలపాటి

- హైదరాబాదులో మంత్రి తుమ్మల ను కలిసిన ఆలపాటి
- ఆంధ్రప్రదేశ్ పామాయిల్ రైతులు తుమ్మలకు అభినందనలు తెలిపిన రైతంగం.



**అశ్వరావుపేట:మే02 (డి డి 9 వార్త)**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి ప్రసాద్ ఈరోజు హైదరాబాదులో కలిశారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఓ ఈ ఆర్ 20.01 పర్సంటేజ్ ఆధారంగా ఆయిల్ ఫామ్ గెలల టన్ను ధర 23,501 నిర్ణయించడంతో ఆలపాటి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి ఆయిల్ ఫామ్ రైతులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఓ ఈ ఆర్ పర్సంటేజ్ ఆధారంగానే ఆంధ్రప్రదేశ్లో కూడా ఆయిల్ ఫామ్ గెలల ధరను నిర్ణయించడంతో ఆంధ్రప్రదేశ్ లో ఆయిల్ ఫామ్ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఓఈఆర్ 18 పర్సంటేజ్, తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఓ ఈ ఆర్ 20.01 ఉన్నది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఓ ఈ ఆర్ పర్సంటేజ్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా గెలల టన్ను ధర పెరగటంతో ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫామ్ సాగు రైతులు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఉభయ ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంచే విధంగా చేపడుతున్న చర్యలను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఆలపాటి గారికి వివరించారు ఈ నెల ఆయిల్ ఫామ్ గెలల టన్ను ధర 23 వేల 501 రూపాయి కావటంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగు రైతులు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు

# దుమ్ముగూడెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



**మే 2 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా చిన్న బండి రేవు గ్రామంలో సుమారుగా 200 కోట్లతో నిర్మిస్తున్నటువంటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే ములకపాడు మినీ ఇండోర్ స్టేడియం మరియు నాలుగు వందల మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ పనులను ప్రారంభించారు. అనంతరం చింతగుప్ప గ్రామంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ప్రతి జిల్లాకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు స్థానిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామీణ మౌలిక వసతులు విద్యా ఆరోగ్యం క్రీడల రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు యువతకు ఉపాధి అవకాశాలు నైపుణ్యాభివృద్ధి నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ఎస్పీ వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు: దామెర కిరణ్

**గోవిందరావుపేట,మే 2( డి డి 9 వార్త)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పస్రా ప్రజా సంఘాల కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.

మే 24 నుంచి జూన్ 3 వరకు ములుగు జిల్లా ఎటూరునాగారంలో 10 రోజులపాటు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధ్యయనంపోరాటం నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాల సాధన దిశగా ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తోందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సామాజిక చైతన్యం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడం ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజాన్ని అర్థం చేసుకుని సమకాలీన సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో చరిత్ర, రాజకీయం, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ తదితర అంశాలపై నిపుణులతో ప్రత్యేక బోధన అందించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 33 జిల్లాలు, 12 యూనివర్సిటీల నుంచి విద్యార్థి ప్రతినిధులు పాల్గొననున్నారని వెల్లడించారు.

జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన ఆయన, శిక్షణ తరగతుల విజయానికి కథాకళాబృందాలు, ప్రజా నాయకులు, ప్రభుత్వ అధికారులు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ, జిల్లా కార్యదర్శి టీఎల్ రవి, జిల్లా ఉపాధ్యక్షుడు కోగిల బాలేశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# చేతికొచ్చిన పంట అగ్నికి ఆహుతి: రైతుల తీవ్ర విషాదం

- కలిపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన తహసిల్దార్
- ప్రభుత్వ సాయం అందేలా చూస్తామన్న ఆత్మా కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు

**బోనకల్,మే 02,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో చేతికొచ్చిన పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.శనివారం ట్రాన్స్ఫార్మర్లో చెలరేగిన మంటలతో అదే గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు కందులు శ్రీను,కందులు నాగేశ్వరావు సాగు చేసిన సుమారు 2 ఎకరాల మొక్కజొన్న పంట కాలి బూడిదయ్యాయి. కష్టపడి సాగు చేసిన పంట కళ్ల ముందే కాలిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను ప్రభుత్వం ఆదుకుని తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంట కాలిన విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ మద్దెల రమాదేవి,మధిర ఆత్మా కమిటీ డైరెక్టర్ కందుల పాపారావుతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని రైతులను పరామర్శించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక హామీ ఇచ్చారు,







# ఎవరెస్టు బేస్ క్యాంప్ నుంచి ఐటీడీఏ పీవోకు గిరిజన యువకుడి 'సెల్యూట్'

- **పీవో రాహుల్ పనితీరుపై బి. మోతీ కుమార్ ప్రశంసలు**
- **5,364 మీటర్ల ఎత్తులో ఫ్లెక్సీ ప్రదర్శన**
- **గిరిజన వికాసానికి పీవో చేస్తున్న కృషి అనన్యం - యువ పర్వతారోహకుడు**

**భద్రాచలం, మే 2 (డిడి9 వార్త)**

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో) బి. రాహుల్ గిరిజన సంక్షేమం కోసం అందిస్తున్న సేవలు సరిహద్దులు దాటి.. ఏకంగా ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్టు శిఖరం వరకు చేరాయి. పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామానికి చెందిన గిరిజన యువకుడు, పర్వతారోహకుడు బి. మోతీ కుమార్ పీవోపై తనకున్న అపారమైన అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకున్నాడు. ప్రస్తుతం ఎవరెస్ట్ శిఖర అధిరోహణలో ఉన్న మోతీ కుమార్, సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా పీవో రాహుల్ చిత్రంతో కూడిన ఫ్లెక్సీని అక్కడ ప్రదర్శిస్తూ ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశాడు. విప్లవాత్మక మార్పులు తెచ్చిన పీవో: గిరిజనుల వికాసం కోసం పీవో రాహుల్ పడుతున్న శ్రమను మోతీ కుమార్ కొనియాడారు. గిరిజన సంస్కృతిని కాపాడేందుకు అత్యాధునిక మ్యూజియం ఏర్పాటు చేయడం, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు 'భద్రగిరి మార్ట్' సృష్టించి వారిని వ్యాపారులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. విద్య, వైద్యం, సాగు మరియు తాగునీటి రంగాల్లో ఆయన తెచ్చిన విప్లవాత్మక మార్పుల వల్లనే ఆదివాసీ జేఏసీ ద్వారా ఆయన 'ఆదివాసి వికాస రత్న' బిరుదు పొందారని గుర్తుచేశారు.

**సహకారం కోసం ఎదురుచూపు:**

గతంలో మౌంట్ కిలిమంజారో (5,895 మీటర్లు), మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు) శిఖరాలను విజయవంతంగా అధిరోహించిన మోతీ కుమార్, ఇప్పుడు ఎవరెస్టును జయించేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సాహసయాత్రను పూర్తి చేసేందుకు దాతలు, ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనివ్వాలని అతను కోరుతున్నాడు. త్వరలోనే ఎవరెస్ట్ శిఖరంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తానని మోతీ కుమార్ ధీమా వ్యక్తం చేశాడు.

# మణుగూరు సింగరేణి నేలపై మెరిసిన విద్యా కుసుమాలు..

- **విద్యార్థినులను సత్కరించి అభినందనలను తెలిపిన ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

**మణుగూరు. మే 2 (డి డి 9వార్త)**

ఇటీవల విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మణుగూరు సింగరేణి ఏరియా ఉద్యోగి కుమార్తె కెతబోయిన యశ్వంతి 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్, మణుగూరు మండల స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు పీవీ కాలనీ ఏరియాలో వారి స్వగృహం కు వెళ్లి. విద్యార్థిని కి అభినందనలు తెలియచేశారు. పుష్ప గుచ్చం, మిఠాయిలు అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. మణుగూరు సింగరేణి ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 4 విభాగంలో ఎలక్ట్రికల్ సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తున్న కేతబోయిన రాం గోపాల్ రెండవ కుమార్తె ఇంత అద్భుతమైన ప్రతిభ కనపరచడం ఏరియాకు గర్వ కారణం, స్ఫూర్తి దాయకమైన అంశం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ఎక్స్ టర్నల్ ద్వారా 2005 సంవత్సరంలో సింగరేణి సంస్థ లో చేరిన రాంగోపాల్ అత్యంత క్రమశిక్షణ,అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, ఆయన గృహిణి ఉమారాణి సహాయ సహకారాలతో నేడు సూపర్ వైజర్ స్థాయికి ఎదగడం వారికి కలిగిన ఇద్దరు ఆడపిల్లలు కూడా తల్లిదండ్రులను స్ఫూర్తిగా తీసుకొని అత్యంత క్రమశిక్షణతో చదువులో సరస్వతి పుత్రికలుగా నిలవడం సంతోషకరమైన అంశం అని ఆయన తెలిపారు. వారి మొదటి కుమార్తె కూడా ఇటీవల విడుదలైన ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో యం.పి సి గ్రూప్ లో 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో ర్యాంక్ కనపరచడం ఏరియాకు గర్వ కారణమని ఆయన తెలిపారు. పిల్లల ఆలోచనలను అర్థం చేసుకొని ప్రతి అడుగును విజయ పథం వైపు నడిపించిన చిన్నారుల తల్లిదండ్రులకు కూడా ఈ సందర్భంగా అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.



సంస్థ ప్రగతి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తూనే తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేక దృష్టి సారించడం స్ఫూర్తి దాయకమని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. బాంబే కాలనీ ఎక్స్ లెంట్ స్కూల్ లో విద్య అభ్యసించిన కేతబోయిన యశ్వంతి విద్యార్థిని డాక్టర్ కావడమే లక్ష్యంగా చదువుతానని, ఖమ్మం శ్రీ చైతన్య కళాశాలలో చదువుతున్న చరణ్య శ్రీ ఇంజినీరింగ్ కావడమే లక్ష్యంగా విద్య అభ్యసిస్తామని వారు తెలిపినట్లు ఆయన తెలిపారు. వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థ ప్రగతి నే లక్ష్యంగా పని చేస్తున్న కార్మికుల పిల్లలు విద్య పోటీ ప్రపంచంలో గొప్పగా రాణిస్తూ రాష్ట్ర, జిల్లా మండల స్థాయిలలో ప్రతిభను చాటే వారిని స్థానిక యాజమాన్యం ప్రత్యేకంగా గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందించడం స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని వారి బంగారు భవిష్యత్తుకు కు గొప్ప బాటలు పడటానికి యాజమాన్యం అందించే సహాయ సహకారాలు ఎంతో తోడ్పాటు, ప్రోత్సాహం కూడా అందిస్తాయని యాజమాన్యం ఆలోచన చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, రాజ్ కుమార్, సాంబార్ రాజశేఖర్, మస్తాన్, సర్వే నరేష్, బౌద్ధుల సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా–1లో 71% బొగ్గు రవాణా

- **కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం – జియం లలిత్ కుమార్**

**పెద్దపల్లి బ్యూరో, మే 02 (డిడి9 వార్త):**

ఏప్రిల్ 2026లో రామగుండం ఏరియా-1లో 71% ప్రగతితో 2,62,165 టన్నుల బొగ్గు రవాణా జరిగినట్లు జియం డి. లలిత్ కుమార్ తెలిపారు.

కార్మిక సంక్షేమంలో భాగంగా 6,348 మందికి మెడికల్ కార్డులు జారీ చేయగా, 310 మందికి గృహ రుణాలు పూర్తి చేశారు. టర్మినల్ బెనిఫిట్స్‌కు సంబంధించిన 74 దరఖాస్తులను పరిష్కరించారు.

కారుణ్య నియామకాలలో 12 మందిని ఐఎంఈ కు పంపగా, గైర్హాజరు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్మికులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జియం పిలుపునిచ్చారు.



# పిడుగుపాటుకు పూరిల్లు దగ్ధం

- **నిరాశ్రయులైన బాదిత కుటుంబం**

**మే 2 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలంలో గల పర్ణశాల పంచాయితీ ముసలిమడుగు గ్రామంలో శనివారం కురిసిన అకాల వర్షం కారణంగా పూజారి రమేష్ లలిత లకు చెందిన నివాస గృహం పిడుగుపాటుకు గురైంది. వివరాల్లోకి వెళితే శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో వర్షంతో పాటు విపరీతమైన గాలి దుమారం కూడా రావడంతో భార్యాభర్తలు వారి ఇద్దరు పిల్లలతో సహా ఇంట్లో ఉన్న సమయంలో పెద్ద శబ్దంతో వారి నివాస గృహం పైన పిడుగు పడింది. అదృష్టవశాత్తు పిడుగుపాటు బారి నుంచి వారు బయటపడిన వారి నివాస గృహమైన పూరిల్లు పూర్తిగా కాలి బూడిదయింది. వారి ఇంట్లో ఉన్న పిల్లల చదువులకు సంబంధించిన సర్టిఫికెట్లు ఆధార్ కార్డులు పాన్ కార్డులు నిత్యవసర సరుకులతో పాటు బీరువాలో దాచుకున్న 30 వేల రూపాయలు సహా అన్ని కాలి బూడిదవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. సుమారుగా 60 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్టు బాధితులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరుతున్నారు





# విజయోత్సవ సభలో విద్యార్థుల ఘన సత్కారం

**జనగామ మే 2 (డిడి 9వార్త ) బ్యూరో**

- **పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ హామీ**

జనగామ మండలంలోని వడ్లకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో శాతం 100 ఉత్తీర్ణత నమోదు చేసి విశేష ఫలితాలు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన విజయోత్సవ సభ ఘనంగా జరిగింది.

జిల్లా స్థాయిలో 571 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన గొల్లపల్లి ఐశ్వర్యను గ్రామ సర్పంచ్ ఖైదాపురం రామ్మోహన్ రెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు అభినందించి సన్మానించారు. అలాగే ఐదుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం గమనార్హం.

ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ ఫలితాలు ఉపాధ్యాయుల నిబద్ధత, విద్యార్థుల కృషి ఫలితమని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జమున నరేష్, వార్డు సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# కోరకల్లు గ్రామంలో ఘనంగా బొడ్రాయి పండుగ ప్రారంభం

**వాజేడు, మే 2 (డీడీ9 వార్త):•**

ములుగు జిల్లా వాజేడు మండలం కోరకల్లు గ్రామంలో బొడ్రాయి పండుగను గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మే 1, శుక్రవారం రోజున పండుగ మొదటి రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.

మొదటి రోజు భాగంగా, కోరకల్లు గ్రామానికి శ్రీలక్ష్మి, భూలక్ష్మి, శ్రీ భువనేశ్వర స్వామి సమేతంగా ఎర్రమ్మ, పోచమ్మ, మైసమ్మ, నాగులమ్మ వంటి గ్రామ దేవతలకు గ్రామ తోరణం పురోహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

పండుగ రెండో రోజు అయిన శనివారం, గ్రామంలోని యాగశాలలో గ్రామ పుణ్యదంపతుల చేత బ్రహ్మశ్రీ కిస్టోజు రవీంద్రచార్యులు మరియు ఇతర పురోహితులు హోమ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

మూడో రోజు ఆదివారం, శ్రీలక్ష్మి భూలక్ష్మి శ్రీ భువనేశ్వర స్వామి బొడ్రాయి స్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీగా హాజరుకానున్నారు.

ఈ మూడు రోజుల పండుగ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేస్తున్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

- **పటిష్ట పోలీసు బందోబస్తు... సెక్షన్ 163 అమలు – కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ హెచ్చరిక**



**పెద్దపల్లి బ్యూరో, మే 02 (డిడి9 వార్త):**

మెడికల్ విద్యకు సంబంధించిన నీట్ ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (పాత సెక్షన్ 144) అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాల్లో — తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలుర), జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలికల), ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ — రేపు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.

పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడరాదు.

సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిషేధం.

పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని జిరాక్స్ కేంద్రాలు మే 3 ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మూసివేయాలి.

ఈ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ హెచ్చరించారు.





# మణుగూరు లోని D V గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన...

- **99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం...**
- **పాల్గొన్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు. మే 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు.

99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అన్ని శాఖల అధికారులు, విభాగాధిపతులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది ఈ సమావేశానికి హాజరై ప్రభుత్వ లక్ష్యాల సాధనపై చర్చించారు. సమావేశంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, గ్రామాల వారీగా అమలవుతున్న సంక్షేమ పథకాల స్థితిగతులు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు మరియు వినతులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, గృహలక్ష్మి, మహాలక్ష్మి వంటి పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా ఏ గ్రామంలో కూడా మంచినీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనీ, పనుల్లో ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పరిపాలనలో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల వద్దకే పరిపాలన చేరడం అని పేర్కొంటూ, 99 రోజుల ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధికారులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి ఊతం..

- **వంద మంది రైతులకు ఉచిత కూరగాయ విత్తనాల కిట్లు పంపిణీ**
- **రంగాపూర్‌లో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం.**



**గోవిందరావుపేట, మే 2 (డిడి 9 వార్త)**

మండలంలోని రంగాపూర్, బాలాజీనగర్, సంద్రగూడెం, కర్లపల్లి, లక్ష్మిపురం గ్రామాలలో అజీం ప్రేంజీ ఫౌండేషన్, వనసమాఖ్య ఆధ్వర్యంలో 300 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సుమారు 100 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.1000 విలువైన హైబ్రిడ్ కూరగాయ విత్తనాల కిట్లను ములుగు జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ మోడెం సమ్మక్క ప్రారంభించగా, ఉద్యానవన శాఖ విస్తరణ అధికారి జీవన్ రెడ్డి రైతులకు విత్తనాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి, అంతర పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా హైబ్రిడ్ కూరగాయ విత్తనాల కిట్లు అందిస్తున్నామని చెప్పారు. వనసమాఖ్య సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గాందర్ల రమేష్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యంలో భాగంగా ఈ కూరగాయ పంటలను సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయాలని సూచించారు. రసాయన ఎరువులు, మందులు వినియోగించకుండా సాగు చేయడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు పంట నాణ్యత పెరిగి రైతుల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వివరించారు. కూరగాయ విత్తనాల పంపిణీ చేసిన ఉద్యానవన శాఖ అధికారులకు నేచురల్ ఫార్మింగ్ రైతు, మాజీ సర్పంచ్ వాసం కన్నయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈఓ జీవన్ రెడ్డి, వనసమాఖ్య సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గాందర్ల రమేష్, ఫీల్డ్ ఆర్గనైజర్ చేల రమేష్, రైతులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో వైభవంగా ఆరవ రోజు వేడుకలు

**మంగపేట మే 02డీడీ 9 వార్త**

శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు భక్తుల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 27, 2026 నుంచి జూన్ 6, 2026 వరకు జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా, ఈరోజు (శనివారం, మే 2, 2026) ఆరవ రోజు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 8 గంటలకు చతుస్థానార్చన నిర్వహించగా, అనంతరం శిఖాంజనేయ స్వామి వారికి స్నపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాచలం సీతా రామచంద్ర స్వామి దేవస్థానం కు చెందిన అర్చకులు అమరవాది మూరళీకృష్ణాచార్యుల బృందం నిర్వహించడం విశేషం.

సాయంత్రం 7 గంటల నుండి జరిగిన రథోత్సవం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ , కమిటీ సభ్యులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**ములుగు జిల్లా జడ్జి దర్శనం**

ములుగు జిల్లా జడ్జి ఎస్‌వీపీ చంద్రకళ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు, ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ స్వాగతం పలికారు. అనంతరం జడ్జి పేరుమీద ప్రత్యేక అర్చన నిర్వహించి, స్వామివారి విశిష్టతను వివరించారు. తదుపరి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.







# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్నివిజయవంతం చేద్దాం జారే..

- ప్రజాప్రతినిధులు.. అధికారులు సమన్వయంతో పని చేసి 99 రోజుల కార్యాచరణతో సత్ఫలితాలు సాధించాలి.

**అశ్వరావుపేట:మే 02 (డిడి 9 వార్త)**
ఈరోజు చెలికాని ఆదెమ్మ గారి ఫంక్షన్ హాల్ సమావేశమందిరం లో జరిగిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ అధికారులతో కలిసి పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా జారే. ఆదినారాయణ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజలకు మరింత మేలైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దానిలో భాగంగా నిర్వహించిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది,99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమాలను అధికారులు అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి.ప్రజాపాలనపట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యం మరియు ఆరోగ్యం, అరైవ్ అలైవ్ (రోడ్డు భద్రత), సంక్షేమం, పిల్లల రక్షణ మరియు డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం మరియు వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసే ఈ ప్రణాళికలో అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా అందరు భాగస్వాములవ్వాలి. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అధికారులు మరింత శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. ప్రజాప్రతినిధుల సహకారంతో స్థానికంగా





# తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆర్థిక సహకారంతో హార్వెస్టర్ మంజూరు

- శ్రమను తగ్గించి,సమయాన్ని ఆదా చేయవచ్చు
- నూతన వరి కోత మిషన్ ప్రారంభంలో టిజీబి ఏజీఎం ప్రసన్న కుమార్

**చింతకాని,మే 2,(డీడీ9 వార్త):**
చింతకాని మండల పరిధిలో తిరుమలపురం గ్రామంలో రావట్ల రావూట్ల వెంకటేశ్వర్లు గోదాప్రసాద్ నూతన వరి కోత మిషన్ ఏజీఎం ప్రసన్న కుమార్ నూతన వరి కోత మిషన్కు కొబ్బరికాయ కొట్టి రిబ్బెను కట్ చేసి ప్రారంభించారు,అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయంలో యంత్రాల పాత్ర కీలకంగా మారిందని రైతులకు వరి కోత యంత్రాలు వరంగా మారాయని అన్నారు. ఒక ఎకరం వరి పంటను మనుషులతో కోత కోసి ధాన్యంగా మార్చాలంటే ఐదు రోజుల సమయం పడుతుంది.సుమారు 30 మంది కూలీలు అవసరం అవుతారు. వారం రోజులు పాటు శ్రమిస్తేనే వడ్లు ఇంటికి వచ్చేవని అయితే వరి కోత యంత్రాలు రావడంతో గంటలో ఒక ఎకరం పొలాన్ని కోసుకొని ఇంటికి తీసుకువస్తున్నామని రైతులు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సిఎంబి సురెడ్డి,ఏఎమ్ హెచ్ రాపర్తి నగర్ మేనేజర్ రవికాంత్,బ్యాంకు మేనేజర్ నాగ సురేష్,ఫీల్డ్ ఆఫీసర్ గీతాంజలి కరణ,గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీర బాబు,బండి సైదులు,మడిపల్లి రామకృష్ణ,గోగుల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.





# 9 కోట్ల 47 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కును స్వయం సహాయక సంఘాలకు అందచేసిన ఎమ్మెల్యే పాయం..

- బ్యాంకులు అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా స్వశక్తిని సాధించాలని ఆకాంక్ష..

**మణుగూరు. మే 2 (డి డి 9వార్త)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం నాడు మణుగూరు డీవీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో స్వయం సహాయక సంఘాలకు 9 కోట్ల 47 లక్షల విలువ గల చెక్కును గౌరవ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి చేతుల మీదుగా అందచేశారు.మహిళా సంఘాలతోసమావేశం నిర్వహించి రుణాల గురించి వాటి లాభాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్థితిని మెరుగు పరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని,ఇందు కోసం మహిళా గ్రూపులకు భారీగా రుణాలు అందజేస్తుందన్నారు.ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు మహిళా సంఘాలకు అందించడమే మన ప్రభుత్వ టార్గెట్ అని ఎమ్మెల్యే పాయం తెలిపారు. బ్యాంకులు అందించే రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా స్వశక్తి సాధించాలని తెలియచేసారు.మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వం అందజేస్తున్న బ్యాంక్ లింకేజీ రుణాలను పొంది, ఆర్థికంగా వారి కాళ్లపై నిలవాలన్నారు.కార్యక్రమం లో నియోజకవర్గం స్థాయి అధికారులు,సర్పంచులు,నాయకులు, పాల్గొన్నారు.

# వాసవ్య విద్యాలయం పదవ తరగతి రిజల్ట్స్ హవా

- టాప్ ఆఫ్ ది టౌన్"గా నిలిచిన విద్యార్థులు
- మంచి గురువులే విజయానికి పునాది
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రశంసలు

**పెద్దపల్లి బ్యూరో, మే 02 (డిడి9 వార్త):**
గోదావరిఖని పట్టణంలోని వాసవ్య విద్యాలయం SSC-2026 ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించి మరోసారి తన ప్రతిష్టను చాటుకుంది. పట్టణంలోనే అత్యుత్తమ మార్కులు సాధించి "టాప్ ఆఫ్ ది టౌన్"గా నిలిచిన విద్యార్థులు సంస్థకు అపారమైన గౌరవాన్ని తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యార్థులను అభినందించి, వారి కృషిని ప్రశంసించారు. అదే సమయంలో ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రత్యేకంగా కొనియాడుతూ, "మంచి గురువుల మార్గదర్శకత్వమే విద్యార్థుల విజయానికి పునాది" అని పేర్కొన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను సమానంగా అభినందించడం సంస్థకు గౌరవకారణంగా నిలిచింది.

ఈ విజయానికి మూలస్థంభాలైన ఉపాధ్యాయుల నిరంతర శ్రమ, విద్యార్థుల క్రమశిక్షణ, తల్లిదండ్రుల విశ్వాసం - ఇవే సంస్థ బలం. ప్రతి విజయానికీ ఒక గురువు త్యాగం, ఒక తల్లిదండ్రి ఆశ, ఒక విద్యార్థి కష్టం దాగి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

డైరెక్టర్ బండి విక్రమ్ వర్మ మాట్లాడుతూ... "మా విద్యార్థుల విజయం మా కుటుంబ గర్వకారణం. ఉపాధ్యాయుల అంకితభావమే ఈ ఫలితాలకు కారణం" అని అన్నారు. చైర్మన్ చంద్రమౌళి బండి మాట్లాడుతూ..., "విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ, సేవా దృక్పథం - ఇవే మా విద్యా సంస్థ బలం" అని పేర్కొన్నారు. 1983 నుండి నాణ్యమైన విద్య అందిస్తూ సమాజానికి ఆదర్శ విద్యార్థులను అందిస్తున్న వాసవ్య విద్యాలయానికి ఇది మరో గర్వ కారణమైన మైలురాయి. భవిష్యత్తులో కూడా విద్యార్థులు మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి,– జీవిత లక్ష్యాలపై యువత దృష్టి పెట్టాలి

- తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించాలి
- పసరలో చైల్డ్ సేఫ్టీ, యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం
- ఎస్ఐ తాజుద్దీన్ కీలక సూచనలు

**గోవిందరావుపేట, మే 2(డి డి 9 వార్త)**
పసర గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం చైల్డ్ సేఫ్టీ, యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో స్థానిక ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తుందని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు ఒకసారి అలవాటు పడితే బయటపడటం చాలా కష్టమని, అది వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవస్థను కూడా దెబ్బతీస్తుందని తెలిపారు. యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండి, తమ జీవిత లక్ష్యాల సాధనపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని,




ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే నిర్లక్ష్యం చేయకుండా వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి సరైన దారిలో నడిపించాలని కోరారు. పాఠశాలలు, గ్రామ స్థాయిలో తరచూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా డ్రగ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పసర సర్పంచ్ భూక్య సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజనరెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, ఆటవీ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గిరి దర్సక్ అభివృద్ధికి ప్రభు త్వం చేయుత,,,!!

- **గిరిజనుల అభ్యున్నతికి పోలీస్ శాఖ తొడ్పాటు**
- **గిరిదర్శక్ లొములుగుజిల్లాకు పర్యాటక ప్రాంతాల్లో,,,**
- **10మంది యువతకు గైడ్ లు లుగా నియామకం,,,**
- **లొంగిపోయిన మావోయిస్టు లకు సైతం జీవనోపాధి,,,**

**ఏటూరునాగారంక్రైం డిడి 9 వార్త మే 02**

ములుగు జిల్లాలోని యువకుకు ప్రాముఖ్యత కల్పించారు మారుమూల ఆదివాసి యువత మరియు లొంగిపో పోయిన మావోయిస్టులకు జీవనోపాధి కల్పించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ కృషితో ములుగు జిల్లాకు చెందిన 10 మందిని ఎన్నుకొని వారిని టూరిస్ట్ గైడ్ గా గిరి దర్శక్ అనే మహత్తర కార్యక్రమంలో లొంగిపోయిన మావొయిస్టు యువకులను ఈపర్యాటక కేంద్రాలలొభాగస్వాములను చేసారు. కాగా ఈ రోజు హైదరాబాద్ ఫ్యూచర్ సిటీనందు జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ ఐ పి ఎస్ సమక్షంలో విరికి నియామక పత్రాలను అందజేయడం జరిగినది.

గిరిధర్ దర్శక్ కార్యక్రమంలో భాగంగా నియమించబడ్డ వీరు ములుగు జిల్లాలో గల పర్యాటక ప్రాంతాలైన రామప్ప దేవాలయం లక్నవరం సరస్సు, బొగత జలపాతం, మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, మేడారం వంటి పర్యాటక ప్రాంతాలు మరియు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన దేవాలయాల ప్రాముఖ్యతను సందర్శకులకు తెలియజేస్తారు. పలు రాష్టాలు పొరుగుదేశాల నుంచి తెలంగ ణాలోని అద్భుతంగా ఉన్నటు వంటి కేంద్రాలలొ వీల్లు పనిచే స్తరు వీల్లకు జిల్లా పోలీసు శాఖద్వార మార్గదర్సకాలు ఉంటాయి పర్యాటక కేంద్రాల గురించి వచ్చిన వాల్లకు వాటి ప్రాముఖ్యత తెలుపుతారు మిగతావన్ని ప్రభుత్వం ఆయువకులకు చేయుత నిస్తు ఆదుకుటుంది,

# ఎర్రజెండాతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం: సిపిఎం నాయకుడు భూక్యా చందు నాయక్

**పాలకుర్తి మే 02(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలంలోని దర్దపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన తాళ్లపల్లి వెంకన్న స్మారక స్థూపాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా ఆవిష్కరించారు కుటుంబ సభ్యులతో కలిసి సిపిఎం నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి సిపిఎం జెండాలను ఆవిష్కరించి బహిరంగ సభ చేపట్టారు ఈ సభకు గ్రామ కార్యదర్శి మూస్కు ఇంద్రారెడ్డి అధ్యక్షత వహించగా వెంకన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యమని పేర్కొన్నారు. సామ్రాజ్యవాద విధానాల ద్వారా భారతదేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టే చర్యలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తూ, కార్మికులు మరియు రైతుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు కార్మిక వర్గం పోరాటాల ఫలితంగా వచ్చిన హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తోందని 12 గంటల పని విధానం అమలు చేయడం అన్యాయమని అన్నారు. మేడే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు రైతుల సమస్యలపై స్పందిస్తూ, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, కొనుగోలు కేంద్రాల లోపాలు, గన్నీ బ్యాగులు, లారీలు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా చురుకుగా పని చేసిన వెంకన్న అకాల మరణం బాధాకరమని, పార్టీ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా, మండల నాయకులు, గ్రామ ప్రజలు, వెంకన్న కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

- **ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
- **ప్రజా పాలనలో గ్రామాల పట్టణాల అభివృద్యే లక్ష్యం**
- **ఆ రోడ్డు ప్రమాదంలో మనం కూడా ఉండవచ్చు**
- **సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి!**
- **అడిషనల్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి.!**
- **షాద్ నగర్ లో ప్రజా పాలన కార్యక్రమంలో అధికారుల అవగాహన..**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మే02):::**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా షాద్ నియోజకవర్గ పరిధిలోనీ వివిధ గ్రామాల,మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఏయే మండలాలకు ఏఏ శాఖ ద్వారా లబ్ధిదారులకు ఎన్ని నిధులు చేకూరయో అనే అంశంపై 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమాన్ని షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఆర్డిఓ సరిత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని విద్య వైద్యం తో పాటు రైతులకు రైతు భరోసా రైతు బీమా అవసరమైన రైతన్నకు ట్రాన్స్ఫార్మర్లు అందిస్తున్నామని అన్నారు విద్యా వైద్యానికి పెద్ద పీఠ వేస్తున్నామని గురుకులాల్లో, పాఠశాలలో,మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు తెలంగాణ రాష్ట్ర మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులొ ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నామని గ్యాస్ సిలిండర్ ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో నిరుపేదల ఆడపిల్లలకు పెళ్లి కానుకగా సహాయం అందిస్తున్నామన్నారు.

**ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.! అడిషనల్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి.!**

నేటి సమాజంలో రకరకాల వ్యాధులు వస్తున్నాయని ముఖ్యంగా మహిళలు గతంలో రొమ్ము క్యాన్సర్ లాంటి వ్యాధి బారినపడి తీవ్ర ఇబ్బందులు పడ్డారని నేడు రకరకాల వ్యాధులు దరిచేరే అవకాశం ఉందని ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు అదేవిధంగా అతివేగం ప్రమాదానికి కారణం అవుతుందని ఆ రోడ్డు ప్రమాదంలో మనం కూడా ఉండవచ్చని కాబట్టి ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాలను నడపాలని సూచించారు సైబర్ క్రైమ్ బారిన పడి ఎంతో మంది మోసపోతున్నారని తమ ఆధార్, ఓటిపి, గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పకూడదని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ ను పరిశీలించారు స్టాల్స్ లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు ఫ్రూట్స్ న్యాచురల్ గా తయారు చేసిన షర్బతులాంటిది పరిశీలించారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఓ స్టాల్లో ఓ హ్యాండ్ బ్యాగును కలెక్టర్ కిరణ్మయి కొనుగోలు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వాం,వైస్ చైర్మన్ అందే మోహన్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ సునీత, మండల విద్యాధికారి మనోహర్,ఫరూక్ నగర్ మండల తాహసిల్దార్ నాగయ్య, కేశంపేట మండల తాహసిల్దార్ రాజేందర్ రెడ్డి,ఎంపీడీవో బన్సీలాల్ ఆర్ ఐ చెన్నకేశవులు, ఆయా మండలాల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# రామగుండం ఏరియా హాస్పిటల్‌లో క్యాథ్‌లాబ్ పనుల వేగవంతం

- **వారం–పది రోజుల్లో పూర్తి చేసి సేవలు ప్రారంభం – కార్మికులకు కార్పొరేట్ స్థాయి గుండె వైద్యం**

**పెద్దపల్లి బ్యూరో, మే 02 (డిడి9 వార్త):**

స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్, రామగుండంలో ఏర్పాటు చేస్తున్న క్యాథ్‌లాబ్ పనులను ఆర్జీ1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఆధ్వర్యంలో సీఎంఓ డాక్టర్ కిరణ్ సారథ్యంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎ.యల్.వి సూర్యనారాయణ పరిశీలించారు. క్యాథ్‌లాబ్ పనులను అతి త్వరగా పూర్తి చేసి వారం-పది రోజుల్లో ప్రారంభించి రామగుండం ప్రాంత వాసులకు, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్యాథ్‌లాబ్ అనేది గుండె సంబంధిత వ్యాధులను నిర్ధారించడానికి, చికిత్స చేయడానికి ఉపయోగించే అత్యాధునిక వైద్య విభాగమని తెలిపారు. గతంలో గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో రోగులు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో సమయం వృథా అవుతూ ప్రాణాపాయం పెరిగేదని పేర్కొన్నారు. ఇప్పుడు రామగుండంలోనే ఈ సౌకర్యం అందుబాటులోకి రావడంతో అత్యవసర చికిత్స త్వరగా అందించి ప్రాణాలను కాపాడే అవకాశం పెరుగుతుందని తెలిపారు. సింగరేణి కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని చెప్పారు. రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో అత్యాధునిక ఇమేజింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నారని,



సివిల్ పనులు మరియు మెషినరీ ఇన్‌స్టాలేషన్ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి సేవలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

అలాగే నిపుణులైన గుండె వైద్యులు అందుబాటులో ఉండటంతో ఈ క్యాథ్‌లాబ్ ప్రారంభం తర్వాత రామగుండం ఏరియా హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ సేవల కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ డాక్టర్ బి అంబికా, ఆర్జీ2 జీఎం బండి వెంకటయ్య, డివై సీఎంఓ ప్రసన్న కుమార్, డాక్టర్ మద్దిలేటి, వర్క్‌షాప్ ఇంజనీర్ నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.